


## వెండి రథంపై శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి



బుచ్చి మార్చి 9 ప్రభాతవార్త మహాశివరాత్రి పర్వ దినం పురస్కరించుకొని శ్రీమల్లికార్జున స్వామి కామాక్షి తాయి అమ్మవారు వెండి రథం పై భక్తులకు దర్శనమి చ్చారు. వెండి రథాన్ని అత్యంత సుందరంగా అలంక రించారు. భక్తులు రథం లాగుతు పరవశించా రు. ఈకార్యక్రమా నికి ఉభయకర్తలుగా నెల్లూరుకి చెం దిన రావి నాగబ్రహేశ్వరరావు కుటుంబసభ్యులు వ్యవ హా రించారు. కార్యక్రమాలను దేవస్దానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి,దేవస్దాన సహా య కమీషనర్,దేవస్దాన కార్యనిర్వహణాధికారి విరుపార్చుల గిరికృష్ణా పాలకమండలి సభ్యులు పర్యవేక్షించారు.

## వైభవంగా జ్ఞాన ప్రసూనాంబ తారకేశ్వరస్వామి గ్రామోత్సవం



సంగం మార్చి 9 ప్రభాతవార్త అన్నారెడ్డి పాళెం గ్రామంలో మహాశి వ రాత్రి పర్వ దినం సందర్భంగా జ్ఞాన ప్రసూ నాంబ తారకేశ్వరస్వామి వారి గ్రామోత్స వం కన్నుల పండుగగా నిర్వహించారు. అనం తరం స్వామి వారికి అర్ధరాత్రి లింగోద్భవ కాల పూజలు చేశారు. గ్రామోత్స వంలో భక్తులు పెద్దఎత్తున స్వామి అమ్మవార్లను దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

# 75 వేలు అక్క చెల్లమ్మల ఖాతాలకు నగదు జమ



**వెంకటాచలం మార్చి 9 ప్రభాతవార్త** ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మహిళలకు సంబదించిన వైయస్సార్ అసరా, వైయస్సార్ చేయూత, రెండు ప్రధాన హామీలను సంపూర్ణంగా నేరవేర్చి రాష్ట్ర చరిత్రలో సరికోత్త అధ్యయానికి శ్రీకారం చుట్టిన ఏకె క ముఖ్యమంత్రి జగనహోహన్‌రెడ్డి అని రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కో న్నారు.వెంకటాచలం మండలంలోని చెముడుగుంట వద్ద ఉన్న శ్రీడ్స్ కళ్యాణ మండపము సర్వేపల్లి ని యోజకవర్గానికి వైయస్సార్ చేయూత కార్యక్రమానికి మంత్రి కాకాణి పాల్గోన్నారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ ప్రతి ఏటా 18,750 చోప్పన క్రమ తప్పకుండా నాలుగు ఏళ్ల మెత్తం 75 వేలు రూపాయలు అక్క చెల్లలమ్మ ఖాతాలో నగదు జమ చేశామన్నారు.రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేని విదంగా వైయస్ ఆర్ చేయూత,పథకాలు 45 వేలు కోట్ల మహిళల ఖాతాలో జమ చేశామన్నారు.ఎవ్వరు చుట్టు తిరగకుండా నేరుగా లబ్దిదారుని అకౌంట్‌లో జమ చేయటం రాష్ట్ర చరిత్రలో ఎన్నడు జరగలేద న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 26,98,931 మంది అక్క చెల్లెళ్లకు 5060,కోట్లు జిల్లాలో 1,26,710,మంది మహిళలకు237,58,కోట్లు సర్వేపల్లి నియోజ కవర్గంలో జమ చేశామన్నారు.ఈకార్యక్రములో డిఆర్‌డిఏ పిడి సాంబశివారెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాలు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# ప్రజలకు భరోసా ఇచ్చే పార్టీ బీజేపీ

### వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం
### పేదలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మోదీ
### కార్యకర్త సీఎం, పిఎం, రాష్ట్రపతిలు కావాలంటే బీజేపీతోనే సాధ్యం



**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త-వైద్యం** దేశంలో ఏపార్టీలో లేనివిధంగా కార్యకర్తలకు భరోసా ఇచ్చే ఏకైకపార్టీ బీజేపీ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రీశ్వరి తెలిపారు. శని వారం నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ కమిటీల సమా వేశాలకి మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, పురంధ్రీశ్వరీలు ముఖ్య అతిధులుగా పాలొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణ గారిన వర్గాల వారికి సైతం ఉన్నతమైన పదవులను అందించే పార్టీ కూడా బీజేపీయేనని, అందుకు నిదర్శనం ఒక సాధారణ కుటుంబం వచ్చిన వ్యక్తి నరేంద్రమోదీ ఈ రోజు దేశ ప్రధానిగా ఉన్నారని, అలాగే ఒక రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఉన్నార న్నారు. ఇక ఏ పార్టీలో బడుగు బలహీనవర్గాల వారికి సీఎంలు, పిఎంలు, రాష్ట్రపతులు అయ్యే అవ కాశం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. సాధారణ కార్యకర్తలు ఎక్కడ కూడా ఉన్నత పదవులను అధిరోహించ గల పార్టీ అంటే, అది కేవలం బీజేపీతోనేనన్నారు. అన్ని పార్టీల కంటే భిన్నమైన పార్టీ అన్నారు. కేవలం మిగతా పార్టీలు అధికారం పనిచేస్తాయన్నారు. దేశంలో ఉన్న ఇతర పార్టీలు వంశపారంపర్య రాజకీయాలకు కోసం పాటుపడ తా రని, అయితే బీజేపీలో మాత్రం కుటుంబ రాజకీ యాలకు చోటు ఇవ్వదన్నారు. నడ్డా తరువాత జా తీయ అధ్యక్షుడు ఎవరు అవుతారంటే కార్యకర్తల్లో ఒకరికి ఆ అవకాశం ఉంటుదన్నారు. అట్టడుగు వ ర్గాల వారికి సంక్షేమాన్ని అందిస్తూ, దేశ సగటాబి వృద్ధిని సాధించాలని లక్ష్యంతో పనిచేస్తుందని కాబట్టే మనపార్టీ సిద్ధాంతాలు గల పార్టీ అంటారన్నారు. 10ఏళ్ళ కాలంలో నరేంద్రమోదీ పేదల సైతం సుప రిపాలన అందించని వ్యక్తని కొనియాడారు. ఇందు లో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. మోదీ పేద కుటుంబాన్ని వచ్చాను, పేదరికాన్ని నిర్మూలించడమే నా ధ్యేయమని మోదీ అన్నారని వారు గుర్తుచేశారు. నాకు తెలిసిన నాలుగు కులాలు, అవి ఏమిటంటే ఒకటి మహిళ, రెండు యువత, మూడు రైతు, నాలుగు దేశంలో ఉన్న పేదవాడని, వాళ్ళని అభివృద్ధిలోకి తీసుకురావడమే నా ధ్యేయమని మోదీ ఒక సభలో వెల్లడించడం జరిగిందన్నారు. వికసిత భారత్‌తో 2047కల్లా ఒక అభివృద్ధిని సాధించిన భారతదేశాన్ని మోదీ ఆధ్వర్యంలో చూస్తామన్నారు. మహిళల కోసం జన్‌ధన్ ఖాతాలు 60శాతం మహిళలకి, మరుగుదొడ్ల నిర్మాణం వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తీసుకున్న నిర్ణయం, మాతృత్వ సురక్ష యోజనలు వారి అభ్యున్నతికి పాటుపడుతున్నాయన్నారు. మహిళా స్వయం సంరక్షక యోజన గతంలో రూ.2లక్షలు రుణం అందేదని, మోదీ రూ.20లక్షలకి పెంచడం జరిగింద న్నారు. రైతులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా సబ్సిడీతో డ్రోన్ ఇచ్చి తద్వారా పురుగుమందులను పిచికారీ చేసేందుకు వాటిని కేంద్రం అందిస్తోంద న్నారు. ఈ డ్రోన్ ద్వారా గంటలో 10ఎకరాలను పిచికారీ చేయవచ్చన్నారు. యువత కోసం ప్రధాని మంత్రి యోజన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. రైతుల కోసం ప్రధాని యోజన, ప్రధాని పసల్ భీ మా, ప్రధాని కిసాన్ లాంటి పథకాలను తెచ్చి, వ్యవ సాయరంగంలో అనేక సంస్కరణలకు మోదీ శ్రీకారం చుట్టారన్నారు. యూరియా, డిఏపీల మీద రూ.2 లక్షల వరకు సబ్సిడీ అందిస్తోందన్నారు. పేదలకు ప్రత్యేకించి జీవనజ్యోతి, జీవన సురక్ష యోజనల పథకాలను తీసుకువచ్చి రూ.300లతో తక్కువ ప్రీమియంతో పేదలకి జీవితాలకి భరోసా బీజేపీ కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 155మంది రెగ్యులర్ నియామక పత్రాలు అందుకుంటున్న వారికి అభినందనలు



నెల్లూరు అర్బన్,మార్చి9,ప్రభాతవార్త కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో వైద్య,ఆరోగ్యశాఖలో రెగ్యులర్ నియామకపత్రాలు అందుకుంటున్న 115హెల్త్ అసిస్టెంట్లు,ఫార్మసిస్టులు,ల్యాబ్ టెక్నీషియన్లకు ఏపీ జిఐఎఫ్ చైర్మన్,హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు జనరల్ సెక్రటరీ బి.కమల్‌కిరణ్,ఏపీ జీఎఫ్ జనరల్ సెక్రటరీ బి.కలమ్‌కిరణ్,ఏపీజిఐఫ్ జనరల్ సెక్రటరీ దేవిరెడ్డి రమణారెడ్డి అభినం ద నలు తెలిపారు.వైద్య,ఆరోగ్యశాఖల్లో ఇటీవల ప్రభు త్వ గుర్తింపు పొందిన అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్‌అసోసియేషన్ హంసలెకి రెగ్యులర్ అయిన ఉద్యోగులను చేజర్ల సుధాకర్‌రావు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో హంస అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై.వెం కటేశ్వ ర్లు,ట్రెజరర్ శేషగిరిరావు,జిల్లా ఉపాధ్యక్షులు మురళి,జలీల్ అహ్మద్,గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు హరీ ష్‌రెడ్డి,ఏపీ జీఎఫ్‌జిల్లా ట్రెజరర్ బాలరాజు, వైయస్ ప్రెసిడెంట్స్ మల్లికార్జున ఖలీల్,సుహాన్,హంస నాయకులు నారాయణరాజు,సంజీవ్‌కుమార్,వెంకటేశ్వరరావు,వ రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు),మార్చి9ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్స వం శనివారం పెంచలకోనలోని స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామునస్వామి వారి మూలమూర్తికి అభిషేకం,పూలాంగి సేవ,గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామివారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరివేదపండితులు వేదమంత్రోఛ్చరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్స వం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని,స్వామి,అమ్మవార్లకళ్యాణోత్స వాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీకమీషనర్ విజయ సాగర్ బాబు,,ఇతర సిబ్బంది పర్యవేక్షించగా,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులురామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

# వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు-ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్,మార్చి 9,ప్రభాతవార్త:** ఎన్నికల వేళ ప్రతిపక్షాలు అబద్దపు హామిలతో ప్రజల ముం దుకు వస్తారని వారిని నమ్మి మోసపోవద్దని వైయ స్సార్సిపి రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలిపారు,నియోజవర్గంలోని చింతారెడ్డి పా లెంలో శనివారం వైయస్సార్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి,జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ,నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్,మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆ నం విజయ్ కుమార్ రెడ్డిలతో కలసి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రారంభోత్స వం ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్బంగా రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ విజ్ఞప్తి మేరకు వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు అవసరమ య్యే 16 లక్షల రూపాయల నిధులను ఎంపీ లాం డ్స్ ద్వారా మంజూరు చేస్తున్నాని వెల్లడించారు.2 కోట్ల 76 లక్షల రూపాయల పనులు శంకుస్థాపన చేశారు.ఎన్నికల వేళ అనేక రకమైన ఆకర్షపూరిత మైన అబద్దాలతో ప్రజల వద్దకు ప్రతిపక్షాలు వస్తు న్నాయని వారి మాటలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మ వద్దని,పొరపాటున చంద్రబాబు నాయుడు మాటలు నమ్మితే మళ్లీ నట్టేట మునిగినట్లే అవుతుం దని నెల్లూరు రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.వచ్చే ఎన్నికల్లో సంక్షేమం అభివృద్ధి రెండు సమపాళ్లలో అందిస్తున్న ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు.కార్యక్రమానికి జెడ్పి చైరపర్స న్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ మండల ప్రాథమిక పాఠశాల అదునపు గదులు ప్రారంభించి 2 కోట్ల 76 లక్షలతో ఫేస్-2 లో పలు రకాల అభి వృద్ధి పనులు మన ప్రభుత్వంలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన మాజీ ఎన్డిసిబిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి,నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్.నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,వైయస్సార్సీపి నాయక లు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.8.65లక్షలు



వలేటివారిపాలెం మార్చి 9, ప్రభాతవార్త మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వా మివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు.తద్వారా సా ్వమివారికి రూ.8,65,273లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు మాగంటి గౌరీ, నరసింహాచార్యులు భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.7,450లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.24,600లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.25,925లు,వాహన పూజల వలన రూ.1,920లు, ప్రత్యేకదర్శనం రూ.2,04,600లు, స్దలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.900లు,రూముల అద్దెలు రూ.26,620లు,కవర్లు అమ్మకం వలన రూ.5,700లు,అన్నదానం నిమిత్తం రూ.3,13,225లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,12,115లు,విరాళాలు వలన రూ.42,218లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ డీసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

# కలలకు రెక్కలు సరికొత్త కానుక




**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త-వైద్యం** మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని టీడీపీ జనసేనల కూటమి, మహిళలకు సరికొత్త కలలకు రెక్కలు అనే కానుకని అందచేస్తున్నటు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి తెలిపాడు. శనివారం నగరంలోని వేదాయ పాళెంలో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో చంద్రమో హన్‌రెడ్డి విలేఖరుల సమవేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ మహిళలకు మొదటి నుంచి అధిక ప్రాధాన్యత ని స్తోందన్నాడు. మహిళా సాధికారతలో భాగంగా ఇరు పార్టీలు కలలకు రెక్కలు అనే పథకాన్ని తీసుకుని వచ్చినట్లు చెప్పాడు. ఆంధ్రాలో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికే పరిమితం కాకూడదనే ఆలోచనతో ఈ నూతన పథకానిన ప్రవేశపెట్టినట్లు తెలిపాడు. ఈ పథకం ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్ధులు ప్రొఫెషనల్ కోర్సు ల కోసం ఇబ్బంది పడకుండా రుణాలు ఇచ్చేందుకు టీడీపీ జనసేనల పార్టీలు ఈ నిర్ణయం తీసుకున్నారని సోమిరెడ్డి తెలిపాడు. ఈ రుణాలకు సంబంధించిన వడ్డీని ప్రభుత్వమే కడుతుందన్నాడు. అర్హులైన వాళ్ళు సున్నా వడ్డీకే వారి ప్రొఫెషనల్ కోర్సు లకు సంబంధించిన రుణం పొందుతారని చెప్పాడు. దీనివల్ల ఎక్కువ శాతం ఆడపిల్లలు 10వ తరగతి, ఇంటర్ తరువాత అర్హులు తీసుకునే స్టడీ లోన్‌కి వడ్డీ మొత్తం ప్రభుత్వం కడుతుందని వివరించాడు. ఆ రుణానికి సంబం ధించిన వివరాలకు (కేఎల్‌ఏఎల్‌ఏకేయు ఆర్‌ఈకేకే ఏఎల్‌యు.కామ్) అనే వెబ్‌సైట్‌లో ఉన్నాయని

## అట్టహాసంగా వైయస్సార్ చేయూత సంబరాలు




**వెంకటాచలం,మార్చి9ప్రభాతవార్త** వెంకటాచలం మండలంలోని చెముడుగుంటలో 4వ విడత వైయస్సార్ చేయూత సంబరాలను రాష్టవ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగాసర్వేపల్లి నియోజకవర్గానికి సంబందించి 16,985 మంది మహిళలకు రూ.31.84 కోట్ల రూపాయిలను వారి ఖాతాలలో మంత్రి జమ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి

# దోచుకో...దాచుకో...దండుకో..పిండుకో తప్ప ఎమ్మెల్యే ప్రతాప్ చేసిందేమిటి !



**కావలి, మార్చి 9 (ప్రభాతవార్త)** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత దోచుకో, దాచుకో, దండుకో, పిండుకో తప్ప ఈ నియోజకవర్గానికి అభివృద్ధి చేసిందేమి లేదని టిడిపి కావలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తనదైన శైలిలో తీవ్ర స్థాయిలో ఎమ్మెల్యేపై విరుచుకుపడ్డారు. కావలి పట్టణ పాతవూరులో శనివారం రాత్రి జరిగిన భారీ బహిరంగ సభలో కావ్య కృష్ణారెడ్డి మాట్లాడారు. ఈ ఎమ్మెల్యే కాలమం తా కమీషన్లు, కబ్జాలు,బెదిరింపులు, అదిరింపులతో వందలాది కోట్లు దోపిడీ చేశాడన్నారు. మట్టి, గ్రావె ల్, ప్రభుత్వ వ్యవస్థలు, అందరికి ఇళ్ల లాంటి వ్యవ స్థలను అవినీతిమయం చేసి డబ్బులు దోచుకు న్నాడని ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని మండి పడ్డారు. పక్క నియోజకవర్గంలో రామాయపట్నం పోర్టు వస్తే ఈ ఎమ్మెల్యే గొప్పలు ఏమిటని ప్రశ్నిం చారు. కమీషన్ల యావలో మౌలిక వసతుల కల్పన కు మోకాలొడ్డి జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణ జాప్యా నికి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కారణమన్నారు. ట్రంకు రోడ్డు విస్తరణ పేరుతో నాలుగేళ్ల క్రితం ఇళ్ల ప్రహరీ గోడలు పగులగొట్టి ఒక్క చదరపు అడుగు రోడ్డు అయినా వేయకుండా డబ్బులు దండుకుంటూ కాలక్షే పం చేస్తున్న ఈ వ్యక్తి ప్రతాప్‌రెడ్డి మనకు అవస రమా అని ఆయన ప్రశ్నించారు.కావలితో 70 గ్రా మాలను కలిపే పెద్దపవని ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మించ లేని అభివృద్ధి నిరోధకుడు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మనకెందుకన్నారు.అభివృద్ధిని గాలికొదిలేసి అరాచక పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని ఓడించి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఎవరు నీతిపరులో, ఎవరు అవినీతిపరులో తేల్చుకుందాం దమ్ముంటే రమ్మని కావ్య సవాల్ చేశారు.కావలిని ఫ్యాక్షన్ కావలిగా తీర్చిదిద్దిన ఘనత ప్రతాప్‌రెడ్డికి దక్కిందన్నారు. కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులతో బురదజల్లే కార్యక్రమం చేపడుతున్నారని కావలి నియోజకవర్గ ప్రజలందరికి తెలుసునన్నారు. అవి నీతిపరుడు ప్రతాప్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.

రైతాంగ సేవలో అయ్యప్పరెడ్డిని ఆదర్శంగా తీసు కుంటా... రైతాంగ సేవలో మాజీ సమితి అధ్యక్షులు వేమిరెడ్డి అయ్యప్పరెడ్డిని ఆదర్శంగా తీసుకుంటానని టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు.రైతులకు అధిక దిగుబడులు ఇచ్చే హైబ్రీడ్ విత్తనాలను అందుబాటులోకి తెచ్చిన ఘనత అయ్య ప్పరెడ్డిదేనన్నారు. కావలి నియోజకవర్గంలో వ్యవ సాయ రంగానికి పెద్దపీట వేస్తానన్నారు. చివరి ఆ యకట్టు వరకు సాగునీరు అందేలా పాటుపడతాన న్నారు. కావలి కాలువ విస్తరణ చేసి సముద్రం వరకు ప్రతి ఎకరా సోమశిల ఆధారిత సాగు జరి గేలా చర్యలు చేపడతామన్నారు.

**ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆదరించండి...** ఈ ఎన్నికలలో ఒక్కసారి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలిలో వున్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పెండింగ్‌లో వున్న అన్ని పనులతో పాటు వెంగళరావునగర్ వంద అడుగుల రోడ్డు వద్ద ఆర్‌వోబి నిర్మాణం చేపడతామన్నారు. ట్రంకురోడ్డుతో అనుసంధానం, రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తానన్నారు. అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తానన్నారు. హై టెక్నాలజీ డిజిటల్ లైట్లు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పనకు పాటుపడతామన్నారు. ఈ సభలో జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, టిడిపి నేతలు చిలకపాటి శ్రీనివాసులు, బొంతా శ్రీనివాస యాదవ్, జనిగర్ల మనోహర్ యాదవ్, వాకా వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, పొట్లూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథశ్రమంలో వృద్దులకు అల్పాహారం పంపిణి



బుచ్చి మార్చి 9 ప్రభాతవార్త క్రీమ్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం మండలం లోని రేబాల గ్రామంలో ఆషాదీప్ అనాథశ్రమంలో గుజ్జిం డేవిడ్ 25 వవర్ధంతి సందర్భంగా క్రీమ్ సంస్థ అద్యక్షులు తడిసిన ఇజ్రాయిల్ వృద్దులకు అల్పాహారం, చపాతీ,అరటిపండ్లు, బిస్కెట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అనాథశ్రమంలో వృద్దులకు తమ వంతు ఏదో ఒకటి చేస్తు వుంటామని వారు తెలిపారు. అలాగే క్రీమ్ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట ఆశ్రమ నిర్వాహకులు శేషాద్రి ఉన్నారు.

# రాజవోలులో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు



అనుమసముద్రంపేట, మార్చి9,ప్రభాతవార్త : ఏఎస్‌పేట మండలం రాజవోలు గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయ ధర్మకర్త చిట్టమూరు వెంకటరెడ్డి వారి సతీమణి చిట్టమూరు సుగుణమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణోత్స వాన్ని నిర్వహించారు. గ్రామంలో 6సంవత్స రాల క్రితం నిర్మించిన శ్రీశ్రీశ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి దేవస్థానంలో శివరాత్రి సందర్భంగా ప్రతి ఏడాది చిట్టమూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణోత్స వం ఘనంగా నిర్వహిస్తారు. ఇదే క్రమంలో ఉదయం నుండి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ సాయంత్రం స్వామివారు అమ్మవారి కళ్యాణ మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి దేవస్థాన పూజారులు సుధీర్‌శర్మ కళ్యాణమహోత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణపతిహోమం, చండీయాగం, మహారుద్రాభిషేకం కార్యక్రమాలతోపాటు శివపార్వతుల కళ్యాణోత్స వాన్ని నిర్వహించి ముత్యాల తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామస్తులు భారీగా తరలివచ్చి తిలకించారు. అనంతరం పెద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆరేళ ృగా ఈ దేవస్థానాన్ని శివరాత్రి నాడు కళ్యాణోత్స వం నిర్వహిస్తూ స్థానికంగా ఉండే గ్రామస్తులు, భక్తులకు స్వామివారి అమ్మవారి కృపకు బాధ్యులు అయ్యేలా తమ వంతు కృషి చేస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు, బెంగులూరు నివాసులు ముంగమూరు సుకేష్‌రెడ్డి, ముంగమూరు జగన్మోహన్‌రెడ్డి, ముంగమూరు అనిల్‌కుమార్‌రెడ్డి, చిట్టమూరు నిరంజన్‌రెడ్డి, రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి , గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెరమళ్లపాడు రివర్ కెనాల్‌లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి



**చేజర్ల మార్చి 9 ప్రభాతవార్త** చేజర్ల మండలం పెరమళ్లపాడు రివర్ కెనాల్ నియర్ చలపనాయుడు పల్లి ఇరిగేషన్ పనులలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని చేజర్ల మండలం మాముడూరు గ్రామానికి చెందిన బిజెపినాయకులు కుంకు బాలయ్యనాయుడు, అల్లంపాటి నారాయణరెడ్డి, బత్తల కృష్ణయ్య శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ కెనాల్ నందు 9 లక్షలా 90 వేలు ఒకటి, 9 లక్షలా 95 వేలు మరొకటి అంచనాలు అక్రమ పద్ధతిలో పనులు కేటాయించారని వారు ఆరోపించారు. ఆత్మకూరు డివిజన్ ఇరిగేషన్ అధికారులు తప్పుడు పద్దతిలో ఎస్టిమేషన్లు వేసి నాయకులకు ఇచ్చారని పనులు చేయకుండా బిల్లులు పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 10 లక్షలు ఎస్టిమేషన్లు దాటితే టెండర్లు పిలవాల్సి ఉంటుంది.టెండర్లు పిలవకుండా ఒకదానికి పది వేలు తగ్గించి మరొకదానికి 5 వేలు తగ్గించి ఎస్టిమేషన్లు వేసి లబ్దిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు.
అలాగే వారికి అనుకూలమైన వారికి అప్పగించి పనులు మంజూరు చేసుకున్నారని ,పనులు సక్రమంగా చేయకుండా అక్రమ బిల్లులు పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు.ఈవిషయమై జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో వినతి పత్రం చేసినట్లు తెలిపారు.విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# జగనన్న సిద్ధం సభకు కావలి ఆర్టీసి నుంచి 72 బస్సులు

కావలి, మార్చి 9 ప్రభాతవార్త ప్రకాశం జిల్లా మేదరమెట్లలో ఆదివారం జరిగే సిద్ధం మహాసభకు కావలి ఆర్టీసి నుంచి 72 బస్సుల్ని కేటాయించినట్లు కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావలి ఆర్టీసీకి చెందిన 72 బస్సులు కొండేపికి వెళ్లి అక్కడ నుంచి జనాన్ని తరలిస్తారన్నారు. ఈ బస్సులు ఇక్కడ నుంచి ఖాళీగానే కొండెపికి వెళ్తాయన్నారు. అలాగే తిరుపతి ఆర్టీసీ రీజియన్ నుంచి కావలికి 50 ఆర్టీసి బస్సులు వచ్చాయన్నారు. ఈ బస్సులలో కావలి నియోజకవర్గం వైసిపి నేతలు, కార్యకర్తలు, ప్రజలు సిద్ధం సభకు వెళ్తారన్నారు. ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 600 ఆర్టీసి బస్సులలో సిద్ధం సభకు జనాన్ని తరలిస్తున్నట్లు తెలిపారు.

# ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరికలు



**కందుకూరు, మార్చి9, ప్రభాతవార్త** కందుకూరు తెలుగుదేశం పార్టీ ఫుల్ జోష్‌లో దూసుకుపోతోంది .అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు,కార్యకర్తలు,ఆ పార్టీని వదిలి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకుం టు న్నారు.శనివారం గుడ్లూరు మండలం లోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన పంచాయతీ వైస్ సర్పంచ్ టెంకం కొండయ్య,చేతల వెంకటేశ్వర్లు,దాసరి మురళి,ఇంకా పలువురు టిడిపిలో చేరారు కందుకూరులోని టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నాయుడుపాలెం,తెలుగుదేశం పార్టీ ,నాయకులు టెంకం మల్లికార్జున,బొర్రా మల్లికార్జున,బొక్క కొండలరావు,రాజశేఖర్ ఆధ్వర్యంలో వీరంతా టిడిపిలో చేరారు.కొత్తగా పార్టీలో చేరిన వారికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,ఎలాంటి చిన్న ఇబ్బంది వచ్చినా తనను నేరుగా కలవచ్చని నాగేశ్వరరావు వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,చిత్తారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్‌ని పరిశీలించిన పరిశ్రమల శాఖ కార్యదర్శి



**బిట్రగుంట, మార్చి 9 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్‌ని రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ శనివారం పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన నిర్మాణపు పనులను ఆయన సమీక్షిం చి ఉన్నతాధికారులను అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ మాధవన్, కావలి ఆర్డీవో శీనానాయక్, జిల్లా ఫిషరీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



**మనుబోలు, మార్చి 9, ప్రభాతవార్త** వచ్చే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో శనివారం ఉదయం వాటర్ ప్లాంట్, సైడు కాలువలు, సిమెంటు రోడ్లను మంత్రి ప్రారంభించి అక్కడ భారీ ఎత్తున ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సర్పంచ్ వేణుగోపాల్ అధ్యక్షతన మాట్లాడారు. ఎన్నికల సమయం ఆసన్నమైందని, మీరు ఆలోచన చేయాల్సింది ఏ ప్రభుత్వం వల్ల ఏ ముఖ్యమంత్రి వల్ల లబ్ది జరిగిందని ఆలోచించి పేదవాడికి వెన్నుదన్నుగా ఉన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కాకాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 600పైచిలుకు ఎన్నికల హామీలు ఇచ్చి జనాలను మోసం చేశాడని, అదే 2019ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని హామీలు ఇచ్చారో అన్నింటిని అమలు చేశారని గుర్తు చేశారు. మహిళలకు సంబంధించి రుణమాఫీ చేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలు పొదుపులో ఎంత బకాయిలు ఉన్నాయో చెప్పిన మాట ప్రకారం బకాయిలు మహిళల ఖాతాల్లో జమ చేసి మళ్లీ 2024 ఎన్నికల్లో ఓటు కోసం వస్తున్నామని తెలిపారు. అలాగే మహిళలకు వైఎస్సార్ చేయూత నాలుగు విడతలు జమ చేశామని చెప్పారు. రైతులకు రైతు భరోసా, రూ.12500లను రూ.13500లకు పెంచి సంవత్సరానికి రూ.65వేలు రైతు భరోసా ఇచ్చామని కాకాణి తెలిపారు. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన జన్మభూమి కమిటీ విధానానికి స్వస్తి చెప్పి వలంటీర్ ద్వారా ప్రతి నెల ఒకటో తేదీ కల్లా పెన్షన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదని తెలిపారు. అలాగే ఆసరా, చేయూత, అమ్మఒడి, జగనన్న చేదోడు, కాపు నేస్తం, నేతన్న నేస్తం వంటి పథకాలు అమలు చేసి నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఇవ్వాలని కోరారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 2014లో జనాలను మోసం చేసిన చంద్రబాబునాయుడు ఇప్పుడు జనసేన, బీజేపీతో కలిసి బలంగా ఉన్న తమ నాయకుడు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడేనని తెలిపారు. మీకు జరిగిందని అనిపిస్తే ఓటు వేయాలని కోరారు. కొమ్మలపూడి గ్రామంలో గత నెలలో టీడీపీ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఖాళీ అయిందని, అందరూ టీడీపీలో చేరినట్లు చెప్పారని, ఈ రోజు కొమ్మలపూడి గ్రామంలో తన సభకు ఇంత మంది ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఇప్పుడు సోమిరెడ్డి పరిస్థితి చూస్తే నాకు జాలి వేస్తుందని, మొదటి లిస్టులోనే సోమిరెడ్డికి టిక్కెట్ రాకపోవడం బాధగా ఉందని అన్నారు. పెయిడ్ ఆర్టిస్టులను పిలిపించుకుని కండువా కప్పుకొని, టిక్కెట్ కోసం అష్టకష్టలు పడుతున్నారని విమర్శించారు. సోమిరెడ్డికి టిక్కెట్ రాకపోవడం తనకు చాలా బాధగా ఉందని తెలిపారు. 2014 ఎన్నికల్లో 4800 ఓట్లుతో సోమిరెడ్డిని ఓడించానని, 2019 ఎన్నికల్లో 14వేల మెజార్టీతో గెలిచానని గోవర్ధన్‌రెడ్డి సభలో తెలిపారు. ఈ సభలో తాను ఛాలెంజ్ విసురుతున్నానని, నీవు వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు ఎంత అభివృద్ది చేశావో నేను వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు ఎన్ని అభివృద్ది చేశానో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఏ గ్రామంలోకి వెళ్లినా చర్చకు తాను రెడీ అన్నారు. ప్రతి గ్రామంలో సాగునీటికి ఇబ్బంది లేకుండా షాఫీగా ఇస్తున్నామని చెప్పారు. మేము అభివృద్ధి చేసి ఓటు అడుగుతున్నామని ఈ సందర్భంగా కాకాణి గుర్తు చేశారు. మీ అందరి ఆదరణ ఆశీస్సులు తమ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించాలని కాకాణి విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ, శాసనసభ్యుడికి, మంత్రికి ఆశీస్సులు అందించి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుని మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కాకాణి గోవర్ధన్‌రెడ్డి సభలో విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ వేణు మాట్లాడుతూ కొమ్మలపూడి గ్రామంలో ఇన్ని అభివృద్ది పనులు చేసుకోవడానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కృషి వల్ల జరిగిందని చెప్పారు. ఎప్పుడు వెళ్లి ఏమి అడిగిన కాదనకుండా అభివృద్ది పనులు మంజూరు చేసి కొమ్మలపూడి గ్రామానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా సర్పంచ్ బందెల వేణు, ఏఎంసీ వైస్ చైర్మన్ చందలూరు శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి నుండి వంద మోటారు సైకిళ్లతో కొమ్మలపూడి స్కూల్ వరకు భారీ ర్యాలీతో మంత్రికి స్వాగతం పలికారు. గ్రామంలో మంత్రి అడుగు పెట్టగానే భారీ గజమాలను క్రేన్ సహాయంతో మంత్రికి వేసి అబ్బురపరిచారు. అనంతరం మంత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలతో జనాలకు అభివాదం చేస్తూ కొత్తూరులో వాటర్ ప్లాంట్, సైడు కాలువలు, సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే ఈ సభలో వైకాపా నాయకులు గూడలి శ్రీనివాసరెడ్డి, గూడలి హరనాథరెడ్డి, గూడలి వెంకటరమణారెడ్డి, ఉమమ్మ, గుర్రం ప్రభాకర్, గుండాల వేణు, వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, ఎంపీపీ గుండాల వజ్రమ్మ, ఎంపీటీసీ గుండాల శిరీష, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, వైకాపా నాయకులు ముంగర రవీంద్రరెడ్డి, గుండాల ఆదినారాయణ, కూరపాటి మోహన్, మరుపురు మోహన్‌నాయుడు, ఎస్‌కే చాంద్‌భాషా తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇదే సభలో 70 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైకాపాలో చేరిన వారికి మంత్రి చేతుల మీదుగా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరిలో నీలపరెడ్డి రమేష్‌రెడ్డి, నీలపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నీలపరెడ్డి గోపాల్‌రెడ్డి, నీలపరెడ్డి నరసారెడ్డి, గుండాల వేణు, గుర్రం ప్రభాకర్‌లు పార్టీలో చేరారు.

# నూతన టివిసి ని విడుదల చేసిన పాలీక్యాబ్

**నెల్లూరు,మార్చి9 ప్రభాతవార్త-విద్య** ప్రముఖ ఎలక్ట్రికల్‌గూడ్స్ కంపెనీ సంస్థ పాలీక్యాబ్ ఇండియా వినియోగదారులకు మెరుగైన భద్రతను కల్పించేందుకు నూతన ఉత్పాదన టివిసిని విడుదల చేసింది. శనివారం నగరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్,చీఫ్ బిజినెస్ అధికారి ఇష్విందర్‌సింగ్ ఖురానా ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. తమ సంస్థ నూతన ఉత్పాధలను మార్కెట్‌లోకి తీసుకు వచ్చేందుకు ఎంతగా శ్రమిస్తుందో, అంతకంటే ఎక్కువగా వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. తమ తాజా ప్రచారంతో పాలిక్యాబ్ మాక్సిమా ప్లస్ గ్రీన్‌వైర్ నాణ్యత కోసం టివిసిని మారె ్కట్‌లోకి విడుదల చేయటం సంతోషంగా ఉందన్నారు. తమ నూతన ప్రచార ఎత్తుగడలో తాము సురక్షి తమైన వైరింగ్ యొక్క ప్రాముఖ్యతను వినియోగదారులకు తెలియజేయటంతోపాటూ గృహ యజమానుల యొక్క పెరుగుతున్న అవసరాలను కూడా గుర్తుచేయటం జరుగుతుందన్నారు. తమ వైర్లతో ప్రతీ ఇంటికి అత్యున్నత స్థాయి రక్షణ సమకూరుతుందన్నారు. రాబోయే తరాలను కాపాడుకోవటమే తమ ముఖ్య ఉద్దేశ్య మన్నారు. తమ నూతన ప్రచార చిత్రం తెలుగు,తమిళ, కన్నడ, మలయాళంతోపాటూ తమ అఫీషియల్ చానల్స్‌లోకూడా ప్రసారం అవుతుందని తెలిపారు. వినియోగ దారులు తమను ఎప్పటిలాగానే ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కరుణామయి విద్యాలయంలో భక్తి శ్రద్దలతో సరస్వతీ దేవి పూజ




రాపూరు,మార్చి9ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ కరుణామయి విద్యాలయంలో శనివారం శ్రీ సరస్వతీ దేవి పూజభక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సరస్వతీ దేవి చిత్రపఠానికి వేద పండితులు, వేదమం త్రాలతోపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థులు వారి పరిక్షల హాల్ టిక్కెట్‌లను పూజలో వుంచి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు పి. శంకరయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి, చదివిన దాన్ని గుర్తుంచుకొని పరిక్షలలో వ్రాసి ఉన్నత పలితాలుసాధించి విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి అశాయాలను ముందుకుతీసుకువెల్లాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు పదవ తరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్‌లు,ప్యాడ్‌లు,పెన్నులు,పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన శివపార్వతులు



నెల్లూరు రూరల్,మార్చి 09,ప్రభాతవార్త: మహాశివరాత్రి ని పురస్కరించుకుని గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చిన పార్వతీ పరమేశ్వరులు.మండలంలోని సౌత్ మోపూర్ గ్రామం శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు కన్నుల పండుగ నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని శివుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు.ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు స్వామివారిని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఇళ్ల ముంగిట్లో సాంప్రదాయబద్దంగా ముగ్గులు వేసి శివపార్వతులకు స్వాగతం పలికారు.ఉత్సవమూర్తులను దర్శించి నైవేద్యాలు సమర్పించారు.భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# టీడీపీని గెలిపించండి- సోమిరెడ్డి విజ్ఞప్తి



మనుబోలు, మార్చి 9, ప్రభాతవార్త రాబోవు ఎన్నికల్లో టీడీపీ, జనసేన,బీజేపీ మద్దతుతో వచ్చే తమ పార్టీని గెలిపించాలని రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, ప్యాలెట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని వీరంపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో వైకాపాను ఓడించి జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దించాలని సోమిరెడ్డి పిలుపునిచ్చారు. 2019 ఎన్నికలకు ముందు ఇప్పటి రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి 2024 ఎన్నికలకు ముందే దేగపూడి, బండేపల్లి బ్రాంచ్ కాలువను పూర్తి చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకోలేదని, మళ్లీ మనం అధికారంలోకి వస్తే రూ.44కోట్లతో బండేపల్లి, దేగపూడి లింకు కాలువను పూర్తి చేసి వెయ్యి ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమని చెప్పారు. నియోజకవర్గంలో గ్రామాలకు గ్రామాలు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నాయని, తాను ఇప్పటికే పలు దఫాలు పోటీ చేసి ఓడిపోయాయని, ఈ సారి నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రేపు కృష్ణపట్నం పోర్టులో జరిగే అక్రమాలపై నిరసన కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి అవినీతితో సంపాదించిన డబ్బులతో కరోనా ప్యాలెస్ కట్టాడని విమర్శించారు. ఈ సందర్భంగా వేదికపై 40 కుటుంబాలను తెలుగుదేశం పార్టీలోకి కండువా కప్పి సోమిరెడ్డి చేర్చుకున్నారు. జనసేన ఇన్‌ఛార్జీ సురేష్‌నాయుడు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తమ మిత్రపక్షం అధికారంలోకి వస్తుందని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీలను గెలిపించాలని కోరారు. ముందుగా గ్రామంలో పెద్దఎత్తున తెలుగుదేశం ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, జనసేన నాయకురాలు జి.వాణిభవాని, వీరంపల్లి టీడీపీ నాయకులు పొట్టేళ్ల ప్రసాద్, ఎం.రఘురామయ్య, యాళ్ళ యానాది నాయుడు, జి.ప్రభాకర్, రామ్‌మోహన్‌రెడ్డి, శేషం మస్తానయ్య, తిరుపాలమ్మ, వద్దినేని మస్తాన్‌నాయుడు, పి.రామిరెడ్డి, మధునాయుడు, శివుడు రాజాగౌడ్, బొమ్మి సురేంద్ర, కలికి సుధీర్‌రెడ్డి, ఎం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తి ఫిట్‌నెస్ పరుగుపందెం



**ఉలవపాడు, మార్చి 9, ప్రభాతవార్త** నెహ్రూ యువకేంద్రం నెల్లూరు వారి సహకారంతో మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండలంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల హైస్కూల్ విద్యార్థినీలకు పరుగు పందెం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గెలిచిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను విద్యార్థినీలకు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ సింధు మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటే ఆ కుటుంబాలు శక్తివంతంగా బాగుంటాయని తద్వారా శక్తివంతమైన సమాజం ఏర్పడుతుందని అందుకే మహిళలు ఫిట్నెస్ కలిగి ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న నారీ శక్తి అనే అంశాన్ని అవగాహన చేసుకుని విద్యార్థి దశ నుంచే ఫిట్నెస్‌గా ఉండటం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకుహితవు పలికారు. మీ కోసం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ విద్యార్థినీలు చిన్ననాటి నుంచి శీరర సౌష్టవం పట్ల అవగాహన పెంచుకోవాలని మంచి వ్యాయామం చేస్తూ ఆటలాడుతూ శరీరాన్ని ధృఢంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాలని అన్నారు. చదువుతో పాటు ఆటలు కూడా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి ముఖ్య భూమిక పోషిస్తాయని తెలిపారు. మీ కోసం సంస్థ సెక్రటరీ బాబ్జి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం వ్యాయామం చేస్తూ శరీరాన్ని ధృఢంగా తయారు చేసుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి విద్యార్థినీ మంచి ఆహారం తీసుకుంటూ శరీరాన్ని సుఖ పెట్టకుండా సరైన శరీర సౌష్టవాన్ని పెంపొందించుకుని నారీ శక్తిగా ఎదగాలని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మీ, షహనాజ్, విద్యార్థినీలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల గ్రామోత్సవం



కోవూరు మార్చి 9 ప్రభాతవార్త కోవూరు మండలం జమ్మిపాళెం గ్రామంలో వెలసియున్న మృత్యుంజయ శ్వర ఆలయంలో 19 వ వార్షికోత్స వం సందర్భంగా శివపార్వతుల గ్రామోత్స వ కార్యక్రమాన్ని జమ్మిపాళెం పురవీదులలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈగ్రామోత్స వ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు.ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆచారిరాజాచారి మోహనాంబ దంపతులు, ఎ.చరణ్ తేజ్,కీర్తన,రిషికా కుటుంబసభ్యులు ,మైసూరు ప్రాంతానికి చెందిన ఎం.అశ్వనీకుమార్, అనుషా కుటుంబసభ్యులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాలకొండలో ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్‌యాదవ్



**వలేటివారిపాలెం మార్చి 9 ప్రభాతవార్త** సుప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మాలకొండలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంతోపాటు కొండపైన గల శ్రీలక్ష్మీఅమ్మవారి ఆలయాలను శనివారం కందుకూరు వైసీపీ సమన్వయకర్త కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ దర్శించారు .ఆలయ పూజారులు గౌరీ,రఘురామారావులు ఎమ్మెల్యేచే ప్రత్యేక పూజా కార్యక్ర మాలు చేయించారు.అనంతరం ఆయన ఆలయం గురించి డిప్యూటీ కమీషనర్ కె.బి.శ్రీనివాసరావును అడిగి ముక్తసరిగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురు భక్తులు బుర్రాతో పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి,జేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు,జెడ్పీటీసీ సలహాదారు ఇంటూరి హరిబాబు,వైసీపీ సీనియర్ నేతలు కట్టా హనుమంతరావు, బాపతు మాలకొండారెడ్డి,అత్తంటివారిపాలెం నుంచి కొల్లూరి నరసయ్య,అంకభూపాలపురం నుంచి పెగడా వెంకటేశ్వర్లు,అనంతయ్య,తాతిరెడ్డి కొండయ్య, అమ్మపాలెం ఓబులుకొండయ్య,బీసీ సంఘనేతలు కుంబాల క్రాంతికుమార్,పొట్టేళ్ల అంజయ్య,బచ్చు శ్రీను,కూనిపాలెం వెంకటేశ్వర్లు,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మర్రిపాడు,మార్చి9,ప్రభాతవార్త : మండలంలోని మర్రిపాడు కెజిబివి విద్యాలయంలో అంతర్జాతీయ మహిళాదినోత్స వం సందర్భంగా నారీశక్తి ఉమెన్స్ 500మీటర్ల రన్స్ కార్యక్రమాన్ని జిల్లా నెహ్రూ యువకేంద్రం యూత్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌ఆర్‌ఇడి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వాగాల శ్రీహరి నిర్వహించారు. విద్యార్థినీలకు 500మీటర్లు పరుగుపందెం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు ఉమెన్స్‌డే సందర్భంగా ప్రతి విద్యార్థి శారీరక ఫిట్‌నెస్‌తో ఉండాలనే నినాదంతో ఫిట్ నారీశక్తి కార్యక్రమాన్ని నిర్వహించామని స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పేర్కొన్నారు. 500మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్న సుమారు 100మంది విద్యార్థుల్లో మొదటి, ద్వితీయ , తృతీయ స్థానాలు వచ్చిన వారికి బహుమతుల్ని అందజేశారు. మొదటి బహుమతి రన్‌డ్రెస్‌లో 9వ తరగతి విద్యార్థిని యు. కసూ్తరి, ద్వితీయ బహుమతి జి.శ్రీవల్లి టెన్త్‌క్లాస్, తృతీయ బహుమతి ఎస్.మానస టెన్త్ క్లాస్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.నారీశక్తి ఫిట్టర్‌ఫిట్ ఇండియా కార్యక్రామన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడంలో భాగంగా మండల కేంద్రంలో విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా శారీరకంగా ఎదగి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి, నేషనల్ స్థాయి స్పోర్ట్స్ లో పాల్గొనేందుకు జిల్లా నెహ్రూ యువ కేంద్రం వారు ప్రోత్స హించి స్పోర్ట్స్, గేమ్స్ మెటీరియల్‌ను అందజేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు లక్ష్మీదేవి, కెనరాబ్యాంక్ ఆఫీసర్ టి.కోనయ్య, నెహ్రూ యువకేంద్ర వాలంటీర్స్ సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ , విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నేతలు హుందాగా వ్యవహరించాలి



**బిట్రగుంట, మార్చి 9 ప్రభాతవార్త** ప్రజల సమస్యలపై అధికార పార్టీ నేతల్ని ప్రశ్నిస్తే వారు వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని హుందాగా వ్యవహరించాలని మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వం రావు సూచించారు. మండల టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిపై వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. ఎవరు మంచి వారో,ఎవరు అవినీతిపరులో త్వరలో ప్రజాక్షేత్రంలో ప్రజలు తీర్పు ఇవ్వనున్నారని తెలిపారు. గ్రావెల్ తవ్వకాలలో అధికార పార్టీ నేతలు అవినీతికి పాల్పడిన విషయాన్ని మరోసారి ఆయన ప్రస్తావించారు.ఈ సమావేశంలో పార్టీ నేతలు కోడూరు వెంకటేశ్వరరెడ్డి, పైడి హర్ష,రావి విజయ్‌కుమార్, ఎల్.సుధీర్‌బాబు, లక్కాకుల మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో ప్రత్యేక పూజలు



**బిట్రగుంట, మార్చి 9 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం శ్రీ స్వామి వారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊంజల్ సేవ,సహస్ర దీపాలంకరణ, అన్నదానం వంటి కార్యక్రమాల్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో అరవ రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం



**కావలి రూరల్, మార్చి 9 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో శనివారం జనవిజ్ఞాన వేదిక విస్తృత స్థాయి సమావేశం జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలో జెవివి ఆధ్వర్యంలో సైన్స్ వారోత్సవాలపై సమీక్ష జరిపి జమా ఖర్చుల పద్దులను సమావేశంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దీన్ని కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా విద్యార్థులలో, ప్రజలలో శాస్త్రీయ దృక్పదం, ఆలోచనలను పెంపొందించడానికి, మూఢనమ్మకాలను, చాందస భావాలను నివారించేందుకు వారంలో ప్రతి మంగళవారం లేదా శుక్రవారం కావలి పట్టణంలో ఏదో ఒక పాఠశాలను ఎంచుకుని అవగాహన కార్యక్రమం జరపాలని కమిటీ నిర్ణయించిందని తెలిపారు.ఈ సమావేశంలో జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరాయశర్మ, ఉపాధ్యక్షుడు కె.హరినారపరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.కళ్యాణి, సంయుక్త కార్యదర్శులు ఎస్.కె.ఖాదర్‌బాషా, గాదిరెడ్డి మురళీకృష్ణ, సభ్యులు యం.మాలకొండారెడ్డి, కె.జాన్, యం.వి.యన్.ప్రసాదరావు, యం.వి.రమణయ్య, కె.హరిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్త సేవా సంస్థకు 50 వేలు వితరణ చేసిన ప్రవాస భారతీయులు



**కావలి రూరల్, మార్చి 9 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో వున్న పిల్లల విద్యా అవసరాల కోసం ప్రవాస భారతీయులు ఒట్టూరు సుధాకర్, చిత్రకల్పన దంపతుల కుమారుడు ఒట్టూరు సుచిర్ జ్ఞాపకార్థంగా 50 వేల రూపాయలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్రకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్రాంత ట్రెజరీ ఉద్యోగి ఆత్మకూరి కల్లయ్య మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవలు అద్భుతంగా వున్నాయన్నారు. ఆటో డ్రైవర్ సురేంద్ర సమాజ సేవకు అంకితం కావడం అభినందనీయమన్నారు. సురేంద్ర చేస్తున్న సేవలు ప్రోత్సహిస్తూ ఒట్టూరు సుధాకర్, చిత్రకల్పన దంపతులు సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు 50 వేల రూపాయలు అందజేయడం సంతోషంగా వుందన్నారు. అనంతరం సంస్థ సంరక్షణలో వున్న 32 మంది పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, పిల్లల పేరు మీద పోస్టాఫీసులో ప్రతి నెల వెయ్యి రూపాయలు జమ చేస్తున్న పాసుపుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.సుజాత, ఒట్టూరు సుచిత్, నేలటూరు శివప్రసాద్‌రెడ్డి, గంగపట్నం సురేంద్రలు పాల్గొన్నారు.

## దేశంలోని ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలి




**కావలి రూరల్, మార్చి 9 ప్రభాతవార్త** భారతీయ సంస్కృతిలో స్త్రీలు శక్తి స్వరూపాలని, దేశంలో ప్రతి మహిళా ఆరోగ్యంగా, దృడంగా వుండాలని ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ తెలిపారు. కావలి ముసునూరులోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నెల్లూరు నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ఎ.మహేంద్రరెడ్డి సౌజన్యంతో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ ఆధ్వర్యంలో శనివారం భారత్ వీక్షిత్ భారత్, నారిశక్తి ఫిట్‌నెస్ పరుగులు, భారతీయ సంస్కృతిలో స్త్రీలు శక్తి యొక్క స్వరూపాలు, దేశంలోని ప్రతి మహిళా ఆరోగ్యంగా వుండాలి, ప్రతి మహిళలోని శక్తిని వెలికితీయ డం, మెరుగైన ఆరోగ్యం, విశ్వాసం, ఫిట్‌నెస్ ద్వారా మహిళలను శక్తివంతం చేయడంలో భాగంగా విద్యాలయంలోని విద్యార్థులకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు ఆటలకు కొంతసమయం కేటాయించినట్లయితే వారికి జ్ఞాపకశక్తి, మేధాశక్తి, దృడత్వం, ఉల్లాసంగా వుండి చదువుల్లో మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు.పోటీలలో విజేతలైన పి.అలేఖ్య, కె.నిరీక్షణ, ఎన్.స్వాతికలకు బహుమతులు, టీషర్ట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఉమెన్ ఫోర్స్ సి.శారద, స్వచ్చంద సంస్థల గౌరవాధ్యక్షుడు ఎస్.కె.ఖాదర్‌బాషా, రత్నం ఫౌండేషన్ యం.వి.ప్రసాదరావు, వైకెఎస్ వాలంటీర్లు పి.లోకేష్, ఎ.గోవిందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కర్పూరి ఠాగూర్ అభినందన సభ

నెల్లూరు టౌన్, మార్చి 09, ప్రభాతవార్త ఈనెల 10వ తేదీ ఆదివారం ఉదయం 11గంటలకు నెల్లూరు నగరంలోని హోటల్ రాధా గెస్ట్ హౌస్ నందు భారతరత్న కర్పూరి ఠాకూర్ అభినందన సభ జరుగుతుందని బీసీ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు బొమ్మి నాగ కిషోర్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. అలాగే ఈనెల 12వ తేదీ మంగళవారం నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ నందు కూడా అభినందన సభ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సభకు కూడా అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## 11న శ్రీశ్రీ శాయాజిరావు గైక్వాడ్ 162వ జయంతి వేడుకలు



**నెల్లూరు టౌన్, మార్చి 9, ప్రభాతవార్త** ఈనెల 11వ తేదీ నెల్లూరు నగరం, అంబేద్కర్ భవనంలో సాయంత్రం నాలుగు గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చదువులకు ఆర్థిక సహాయం అందించిన బరోడా మహారాజు శ్రీశ్రీ శాయాజిరావు గైక్వాడ్ 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిషన్ చైర్ పర్సన్ కే.తిరువల్లూరు, వర్కింగ్ చైర్ పర్సన్ వై.రామకృష్ణయ్య సంయుక్తంగా తెలిపారు. శనివారం నెల్లూరులోని అంబేద్కర్ మిషన్ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ఈ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతాయని ఈ కార్యక్రమానికి విద్యావంతులు, మేధావులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంఘ సంస్కర్తలు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. మానవజాతికి మహాజ్ఞాన జ్యోతి, మహాశివల్పి, స్ఫూర్తిదాత, త్యాగమూర్తి, భారత రాజ్యాంగ నిర్మాత పీతామహుడు, తరతరాలుగా బానిసలుగా బ్రతుకుతున్న అంటరాని జాతిని దేవుళ్ళను చేసి దేశ అభివృద్ధే ధ్యేయంగా కలలు కని మనకు తల్లి,దండ్రి,గురువు, దైవం అన్ని అయిన మన దేవుడు బాబాసాహెబ్ అంబేద్కర్‌ని చదివించిన మహా విద్యా దాత బరోడా మహారాజు శ్రీశ్రీ శాయాజిరావు గైక్వాడ్ అని వివరించారు.

## ఎంఎన్ఎస్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



**నెల్లూరు టౌన్, మార్చి 9, ప్రభాతవార్త** మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలోని సావిత్రి బాయి పూలే వర్ధంతి అంతర్జాతీయ మహిళా దినోత్సవంలను పురస్కరించుకుని నగరంలోని స్వతంత్ర్య పార్కు దగ్గర పద్మావతమ్మ లైబ్రరీలో ఎంఎన్ఎస్ నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జ్ కోలా సుజాత ఆధ్వర్యంలో మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంఎన్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమక్షంలో జిల్లా కార్యవర్గం ఏర్పాటులో భాగంగా జిల్లా అధ్యక్షులుగా పసుమర్తి మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎస్.నారాయణమ్మ, ప్రధాన కార్యదర్శిగా కోలా సుజాత, కోశాధికారిగా ఎం.రమణయ్య, గౌరవ అధ్యక్షులుగా రాచపాలెం రఘులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, రవీంద్ర, నాగభూషణం, సుబ్రహ్మణ్యం, వీణ, పెంచలయ్య, రాయప్ప, శ్రీనివాసులు, వెంగయ్య, వెంకయ్య, కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



కోవూరు, మార్చి 9 ప్రభాతవార్త : దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న వారు మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి రోగాలతో బాధపడుతున్న వారు ఈ వేసవి సమయంలో పలు జాగ్రత్తలు కూడా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా నడక, వ్యాయామం లాంటి వాటిని చేయడం వలన కొన్ని రోగాలను నయం చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

కోవూరు, మార్చి 9 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మార్గశిరమాస శనివారం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవా కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నాగలక్ష్మి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీలో శంకరయ్య చేరిక, కొత్తవెల్లంటి నేతల భేటీ



నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త–వైద్యం రూరల్ నియోజకవర్గ పరిధిలోని దొంతాలి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడిగా ఉన్న శంకరయ్య దంపతులు నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే నాటికి వైసీపీ మొత్తం రూరల్‌లో ఖాళీ అయిపోవడం ఖాయమన్నాడు. ఈ కార్యక్రమంలో కోడూరు కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తవెల్లంటికి చెందిన మారం శ్రీనివాసులురెడ్డి, కైకు రాఘవరెడ్డి తదితరులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి శాలువా కప్పి, పూలబొక్కేని అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో భేటీ అయ్యి రూరల్ రాజకీయాలపై పలు విషయాలను చర్చించినట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో కూడా శ్రీధర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తామన్నారు.

## టీడీపీ జనసేనల గెలుపుకి కృషి చేయాలి



**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త–వైద్యం** టీడీపీ జనసేన కూటమిల గెలుపుకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సూచించాడు. శనివారం నగంరలోని గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు సమక్షంలో 53, 54 డివిజన్లకు చెందిన సీపీఎం, డీవైఎఫ్ఐ పార్టీలకు చెందిన యువకులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా నారాయణ వారికి పార్టీ కండువాల కప్పి సాదరంగా ఆహ్వానించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరే ప్రతి ఒక్కరికీ గౌరవం ఉంటుందన్నాడు. యువత భవిష్యత్తు బంగారు బాటలు వేసేది ఒక్క టీడీపీయేనన్నాడు,. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరుకుల పంపిణీలో అలసత్వం వద్దు



**కోవూరు, మార్చి 9 ప్రభాతవార్త** : ఎండీయూ వాహనాల ద్వారా కార్డు దారులకు సరుకుల పంపిణీ విషయంలో అలసత్వం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన వేళల్లో పంపిణీ చేసేలా తగు చొరవ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ ఆదేశించారు. కోవూరులోని సత్యవతి సగర్ ప్రాంతంలో జరుగుతున్న రేషన్ పంపిణీ వాహనాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరుకుల పంపిణీ విషయంలో కార్డుదారులకు ఇబ్బంది పెట్టకుండా ఇంటి దగ్గరకే వెళ్లి అందజేసేలా చూడాలన్నారు. ప్రతినెల సకాలంలో సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఒక వేళ గోదాముల్లో స్టాక్ సక్రమంగా రాకపోతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు కందిపప్పు తమకు రాలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సరుకును సకాలంలో కార్డుదారులకు చేరాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ బాలకోటమ్మ, జిల్లా రేషన్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బాధ్యతగా విధులు చేపట్టాలి



కోవూరు, మార్చి 9 ప్రభాతవార్త : పశు సంవర్ధక శాఖలో పశు సహాయకులుగా బాధ్యతలు చేపట్టిన వారు విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ తమకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. స్థానిక శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో రైతుభరోసా కేంద్రాల్లో నూతనంగా పశు సహాయకులుగా బాధ్యతలు స్వీకరించిన వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పశు సహాయకులు వారి వారిపరిధిలో రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా అందించేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ లబ్దిదారులకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు, మార్చి 9 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని ప్రధాన సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారం డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ లబ్దిదారులకు ఎంతో ఉపయోగకరమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రక్రియకు లబ్దిదారులు కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు ఉన్నారు.

## డీసీవోను అభినందించిన సహకార విద్యాధికారి



కోవూరు, మార్చి 9 ప్రభాతవార్త : జిల్లా సహకార శాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి. గురప్పను శనివారం సహకార విద్యాధికారి జి. శ్రీనివాసులు కలిసి బొకేతో స్వీట్ ప్యాకెట్‌తో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై డీసీవోతో చర్చించారు.

## భక్తజనంతో పోటేత్తిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం



**వలేటివారిపాలెం మార్చి 9 ప్రభాతవార్త** మహాశివరాత్రి సందర్భంగా వలేటివారిపాలెంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం భక్తజనంతో పోటేత్తింది. ఆలయపరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి.వలేటివారి పాలెం,కాకర్లపాలెం,పోలినేనిపాలెం పోలినేనిచెరువు, బంగారక్కపాలెం, ఉప్పలపాడు ,చుండి,అమ్మ పాలెం,అంకభూపాలపురం మాలకొండ, అయ్యవారిపల్లె తదితర గ్రామాల నుంచి భక్తులు విరివిగా పాల్గొ న్నారు.స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరామ్, సీనియర్ అడ్వకేట్ వలేటి శ్రీధర్‌నాయుడు,గ్రామపెద్దలు గుత్తా కొండయ్య,పరిటాల బాస్కర్,కాకుమాని ఆంజనేయులు,స్టుడియో ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ వలేటి నరసింహం,వలేటి మధు, నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సంఘనేత గోచిపాతల మోషే తదితరులు ఆలయాన్ని సందర్శించారు. శ్రీరామలింగేశ్వర స్వామి వారికి ఆలయ పూజారి చంద్రకాంత్ వీరిచే ప్రత్యేకపూజలు చేయించారు. 3వేల మందికి అన్న దానం:మహాశివరాత్రి సందర్భంగా వలేటివారిపాలెం గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు.ఇందులో బాగంగా ఈ ఏడాది సైతం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 3వేల మందికి పైగా ఉచిత అన్నదానకార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వహణా కమిటి సభ్యులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారు.

మార్మోగిన శివాలయాలు: శివరాత్రి పర్వదిన సందర్భంగా శుకృవారం వలేటివారిపాలెంలోని ఆంజనేయులుస్వామి దేవాలయం,రోళ్లపాడు, శాఖవరం,పోకూరు గ్రామాల్లోని శివాలయాలు,అయ్యవారిపల్లెలోని పాలేటి కొండతాత ఆలయంకు భక్తులు పోటేత్తారు.స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అయ్యవారిపల్లెలోని పాలేటి కొండతాత ఆలయాన్ని చుండి అంకమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు, మార్చి 9 ప్రభాతవార్త** : కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. సేధు మాధవన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కంప్యూటర్‌లో ఎలక్షన్‌కు సంబంధించిన పలు వివరాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులకు శిక్షణ పూర్తయిందా.. వారంతా వారికి కేటాయించిన రూట్లలో పోలింగ్ కేంద్రాలను నిశితంగా పరిశీలించారా.. ఎలక్షన్ కమిషన్ సూచించిన మేరకు కేంద్రాల్లో వసతులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అదేవిధంగా వచ్చిన క్లైమ్స్‌ను ఎప్పటికప్పుడు పారదర్శకంగా పరిశీస్తున్నారా అనే విషయాలను కూడా ఆయన ఆరా తీశారు. ప్రతి బీఎల్‌వో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో వచ్చిన క్లైమ్‌లను ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనల ప్రకారం పరిష్కరిస్తున్నారా అనే విషయాలను ఆయన ప్రశ్నించారు. అనంతరం ఆయన కంప్యూటర్‌లో ఎలక్షన్‌కు సంబంధించిన పలు వివరాలను నిశితంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు, తదితరులు ఉన్నారు.

## కష్టపడి కాకుండా విద్యార్థులు ఇష్టపడి చదవాలి
## హైకోర్టు జడ్జి కె.మన్మధరావు



**బిట్రగుంట, మార్చి 9 ప్రభాతవార్త** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి డాక్టర్ కె.మన్మధరావు సూచించారు. బోగోలు మండలం పాతబిట్రగుంటలోని వంటేరు చినబాబుల్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.కనకారావు, మండల పరిషత్ కొండబిట్రగుంట పాఠశాల ప్రధానో పాధ్యాయుడు యం.ప్రసాదరావుల కోరిక మేరకు పాతబిట్రగుంటకు విచ్చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ చదువు, విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ, మారుతున్న ఆలోచనా దోరణిలను తన అనుభవాలను, ఆలోచనాలను పంచుకున్నారు. చదువు పట్ల మక్కువ పెంచుకోవాలని వివరించారు. విద్యార్థులను ఉత్తేజపరిచే విధంగా ఆయన ప్రసంగం ఆసక్తికరంగా సాగింది. మండల విద్యాశాఖ ప్రగతిని గురించి విద్యాశాఖ అధికారిణి జయమ్మను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రగతిపై ప్రధానోపాధ్యాయుడు ఆర్.కనకరావు వివరించారు. అంతకుముందు హైకోర్టు జడ్జి కె.మన్మధరావు కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయనకు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో అరవ రాధాకృష్ణలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామి వారి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి నమస్తుధ్యం మండల కమిటీ చైర్మన్ ప్రసాదరావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగుతున్న అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు



**కోవూరు, మార్చి 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి క్రీడా ప్రాంగణంలో 70వ అంతర్‌జిల్లాల పురుషుల కబడ్డీ చాంపియన్ షిప్ పోటలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. నెల్లూరు జిల్లా కడ్డీ అసోసియేషన్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ పోటీలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి పురుషుల కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రత్యేకంగా వసతి సౌకర్యం కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. మొత్తం మూడు రోజుల పాటు నిర్వహించే ఈ అంతర్ జిల్లాల క్రీడా పోటీలను ఫ్లడ్ లైట్‌ల వెలుతురులో ఏర్పాటు చేసేలా అసోసియేషన్ ప్రత్యేక దృష్టి సారించింది.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పి. పద్మజా బాల, జిల్లా కబడ్డీ అసోసియేసన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. లవకుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి. జాన్సన్, కార్యదర్శి విజయానంద్‌లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని క్రీడాకారులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఈ కార్యక్రమాల్లో రెఫరీ బోర్డు చైర్మన్ కృష్ణమూర్తి, 13 జిల్లాల నుంచి వచ్చిన రెఫరీలు పోటీలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా దృష్టి పెడుతున్నారు.

– నువ్వా నేనా అంటూ కొనసాగుతున్న పోటీలు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న 70వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాల జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. నెల్లూరు జట్టు 36 పాయింట్లు సాధించగా.. చిత్తూరు జట్టు 25 పాయింట్లు సాదించి ఓటమి పాలైంది. అదేవిధంగా వెస్ట్ గోదావరి జట్టు 34 పాయింట్లు సాధించగా.. విజయనగరం జిల్లా జట్టు 29 పాయింట్లు సాధించి ఓటమి పాలైంది. అదేవిధంగా కడప జట్టు 34 పాయింట్లు సాధించగా.. ప్రకారం జట్టు 21 పాయింట్లు సాధించి ఓటమి పాలైంది. వైజాగ్ జట్లు 42 పాయింట్లు సాధించగా అనంతపురం జట్టు26 పాయింట్లు సాధించ ఓటమి పాలైందా.. ప్రకారం జట్టు 54 పాయింట్లుసాధించగా.శ్రీకాకుళం జటు,22 పాయింట్లు సాధించి ఓటమి పాలైంది మిగతా జిల్లాలైన అనంతపురం, ఈస్ట్ గోదావరి, శ్రీకాకుళం, కర్నూల్, విజయవాడ, కృష్ణ, వైజాగ్ జట్లు క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంటున్నారు.

## సీఎన్‌జి ధరలపై రూ.2.50 తగ్గింపు

**నెల్లూరు,మార్చి9 ప్రభాతవార్త–విద్య** సహజవాయువు ఇంధనంగా వినియోగిస్తున్న వినియోగదారులకు మెరుగైనసేవలు అందించాలనే సదుద్దేశ్యంతో తమ సంస్థ సీఎన్‌జి ధరల్లో కేజీకి రూ.2.50 తగ్గించటం జరిగిందని ఏజీ అండ్ పీ ప్రధమ్ సంస్థ రీజనల్ హెడ్ గౌతమ్ ఆనంద్ పేర్కొన్నారు. శనివారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 7వ తేదీ నుండి తిగ్గిన ధరలు అందుబాటులోకి వచ్చాన్నారు. తమ సంస్థ ఆధ ్వర్యంలో నెల్లూరు,తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో సీఎన్‌జి వినిగియోగ దారులపై భారాన్ని తగ్గించేందుకు శక్తి వంచన లేకుండా కృసిచేస్తుందన్నారు. గతంలో కేజీ సిఎన్‌జి రూ.94 ఉండేదని, ప్రస్తుతం తగ్గిన ధరలతో పోల్చితే రూ.91.50 గా ఉందన్నారు. వినియోగదారుల శ్రేయస్సు ను ఎప్పటి కప్పుడు కాపాడుతునాం గనుకనే తాము గ్యాస్ పంపిణీ సంస్థల్లో అగ్రగామిగా నిలిచామని పేర్కొన్నారు. 3డబ్ల్యూఆటో, కారు,చిన్న వాణిజ్య వాహనాలు, సీఎన్‌జి ని వినియోగించుకునే ట్రక్కులు, బస్సు లు డీజిల్‌తో పోలిస్తే 30శాతం, పెట్రోల్‌తో పోల్చితే 50శాతం వరకు ఆదా చేయటం జరుగుతుందన్నారు. సాంప్రదాయ ఇంధనాలతో పోల్చితే భద్రత, సౌలభ్య ం రెండూ కూడా సీఎన్‌జితో లభిస్తుందన్నారు. సహయవాయువులను ఇంధనంగా వినియోగించే వాహన దారులకు తాము ఎల్లవేళ్లలా మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మేదరమెట్ల సిద్ధం సభకు కదలిరండి మేకపాటి



**ఉదయగిరి,మార్చి9,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని వైయస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,ఆయన తనయుడు,యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ రేపు మేదరమెట్లలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సిద్ధం సభకు ఉదయగిరి నియోజకవర్గం నుండి వందలాదిగా,వేలాదిగా,లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సిద్ధం సభకు తరలివచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా రవాణా,సదుపాయాన్ని,భోజన వసతిని ఏర్పాటు చేశా మని కార్యకర్తలు ఎవరూ ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా తన కాళ్లపై తాము నిలబడే విధంగా నేరుగా వారి ఖాతాల్లోని నగదును జమచేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాడు–నేడు పథకం ద్వారా స్కూళ్లు బాగుచేయించి,డిజి టల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేసి,విద్యార్థులకు అవసరమైయ్యే ప్రతి సదుపాయాన్ని సమకూర్చి నేడు దేశం,రాష్ట్ర విద్యా విధానం వైపు చూసే విధంగా చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని,కాబట్టి రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మరోసారి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సి న బాధ్యత అందరిపైన ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు.కావున రేపు జరిగే సిద్ధం సభకు ప్రతిఒక్కరూ కదలి రవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసిన సిఐ గిరిబాబుకు అభినందనలు



ఉదయగిరి,మార్చి9,ప్రభాతవార్త ఉదయగిరి సర్కిల్ పరిధిలో నిన్నరాత్రి జరిగిన శివరాత్రి ఉత్స వాల్లో భాగంగా దుత్తలూరు,గండి పాలెం ,ఉదయ గిరి,సిద్దేశ్వరం శివక్షేత్రాలలో శివయ్య దర్శనార్థం భారీగా ప్రజలు తరలి రావ డం జరిగింది.ఆయా దేవాలయాల్లో శివరాత్రి పండుగను భక్తులు ఆనం దోత్సా హాల మధ్య జరుపుకునే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసి భక్తుల కు ఎక్కడా కూడా చిన్న అసౌకర్యం,ఇబ్బందులు లేకుండా తన సిబ్బందితో ముందస్తు ప్రణాళికలతో అన్ని ఏర్పాట్లు చేసిన ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేల్పుల గిరిబాబును,ఆయన సిబ్బందిని ప్రజలు అభినందించారు.అంతే కాకుండా శివాలయాలకు వచ్చే భక్తులకు అసాంఘీక శక్తుల నుండి దోపిడీకి గురి కాకుండా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో సిబ్బం దిని సమన్వయపరుచుకుని శివుణి దర్శనం అనంతరం తిరిగి భక్తులు తమ గమ్యస్థానాలను చేరుకునేలా ఏర్పాట్లు చేసినందుకు గాను పోలీసులను భక్తులుఅభినందించి కృతజ్ఞతలుతెలిపారు దుత్తలూరు,ఉదయ గిరి,సీతా రామపురం,ఎస్సై లు పాల్గొన్నారు.

## గడ్డు కాలం రెండు నెలలే



**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త–వైద్యం** రెండు నెలలు మాత్రమే గడ్డు కాలమని, అ తరువాత టీడీపీ అధికారంలోకి వస్తుందని, అప్పటి వరకు ఓర్పుతో ఉండాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి అన్నారు. శనివారం నగరంలోని 40వ డివిజన్లో బాబుష్యూరిటీ–భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వంలో అర్హులైన వారికి కూడా పించన్లు తొలగించడం దారుణమన్నారు. గత ఐదేళ్ళుగా ప్రజలు పడుతున్న కష్టాలు చూస్తూంటే కన్నీళ్ళు తెప్పిస్తున్నాయన్నారు. కొద్దిరోజులు సహనంతో ఉంటే ఆ కష్టాలు అన్నీ తొలగిపోతాయన్నారు. రానున్న ఎన్నికల్లో నారాయణని గెలిపించమని ఆమె కోరారు. మీ కష్టాలన్నింటిని నారాయణ తీర్చుతాడని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్, సతీమణి గునుకుల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మరో చాన్స్ ఇస్తే బతుకు భారమే



నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త–వైద్యం జగన్‌కి ఇప్పటికే ఒక్క చాన్స్ ఇచ్చి తప్పు చేశామని, మరో చాన్స్ ఇస్తే పేదల బ్రతుకు బండి నడవడం భారం అవుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని ఓటు వేయాలని తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపాడు. శనివారం నగరంలోని 54వ డివిజనులో అజీజ్ బాబుష్యూరిటీ–భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా నగరానికి పోటీ చేస్తున్న పొంగూరు నారాయణకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పరిపాలనతో ప్రజలు ఇప్పటికే తీవ్రంగా నష్టపోయారన్నాడు. వైసీపీ పాలన వల్ల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని ఆరోపించాడు. రానున్న ఎన్నికల్లో జగన్‌ని ఓడించకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, మనందరి జీవితాలు బాగుండాలంటే టీడీపీ జనసేనల కూటమి అధికారంలోకి రావాలన్నాడు. ఈ కార్యక్రమంలో జహీర్‌బాషా, షాహిద్, ఇబ్రహీం, మహబూబ్ బాషా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగూరుని మర్యాదపూర్వకంగా కలిసిన కాకర్ల



**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త–వైద్యం** తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్, నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగర నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొంగూరు నారాయణని శనివారం మర్యాదపూర్వకంగా కలిశాడు. సురేష్ నారాయణకి శాలువా కప్పి, పూలబొక్కేని అందచేసి సత్కరించాడు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ నా గెలుపుకు మీరు కూడా నాకు సహాయ సహకారాలు అందించాలని నారాయణని కోరాడు. తనసహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన సురేష్‌కి హామీ ఇచ్చాడు. ఉదయగిరి నియోజకవర్గ రాజకీయాల గురించి కాసేపు చర్చించుకున్నట్లు సమాచారం.

## మొక్కలు నాటిన మాజీ సీఎం



**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు నగరంలోని కేవిఆర్ బంకు సమీపంలో ఉన్న కస్తూరిబా గార్డెన్స్‌లో జరిగే శక్తికేంద్రాలు, బూత్ కమిటీల సమావేశానికి ముఖ్య అతిధులుగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంద్రీశ్వరీలు పాలొన్నారు. అందులో భాగంగా మార్గం మధ్యలో, మొదట నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రి, మెడికల్ కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు మానవాళి మనుగడకి ఆధారమన్నారు. వాతావరణంలో పెరిగిపోతున్న వేడిని తగ్గించేందుకు చెట్లు కారణమన్నారు. అందరూ చెట్లు పెంచాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, పుట్టేటి సురేంద్రరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయకుడు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, యర్రబోలు రాజేష్, చిలకా ప్రవీణ్‌కుమార్, కందికట్ల రాజేశ్వరి, యాకసిరి ఫణిరాజు, గిరిజనమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు, గడ్డం విజయకుమార్, గుత్తా అశోక్‌నాయుడు, బైరి శ్రీనివాసులు, మండ్ల ఈశ్వరయ్య తదతరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సుపరిపాలన కోసమే పొత్తు



**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త–వైద్యం** ప్రజలకు సుపరిపాలనను అందించేందుకే టీడీపీ జనసేనలు, బీజేపీతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ అన్నాడు. శనివారం నగరంలోని 4, 10వ డివిజన్లలో బాబుష్యూరిటీ–భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొని, రానున్న ఎన్నికల్లో నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ డివిజన్‌కి వెళ్ళినా గతంలో నేను చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నాడు. 2014 నుంచి 19వరకు జరిగిన అభివృద్ధి వైసీపీలో పాలనలో జరగలేదన్నాడు. ఆంధ్రాకి రావాల్సి న ఆదాయ వనరులు హైదరాబాదుకి చేరిందని, దానివల్ల ఏపీ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే జనసేన బీజేపీలతో పొత్తు తప్పనిసరన్నాడు. రోజురోజుకి పెద్దపెద్ద బిల్డింగులు కడుతున్నారని, వాటతి రిజిస్ట్రేషన్ వల్ల ప్రభుత్వానికి ఎంతో ఆదాయం వస్తుందన్నాడు. అన్ని రకాలుగా తెలంగాణ ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుందన్నాడు. దాంతో మనకు ఆదాయం లేకుండాపోయిందని, పొత్తుతో అమరావతిని అభివృద్ధి చేసేందుకు ఉపయోగపడుతుందన్నాడు. జగన్‌కి అడ్డుకట్టవేసేందుకు ఈ పొత్తు తప్పదన్నాడు. దీంతో రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీల కూటమి భారీ విజయం సాధిస్తుందన్నాడు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని హెడ్‌కానిస్టేబుల్‌కు గాయాలు

**ఆత్మకూరు,మార్చి9,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లిలోని రామాలయం వీధిలో స్కూటర్‌పై వెళుతున్న హెడ్‌కానిస్టేబుల్ రాములును శనివారం ఆటో ఢీకొంది. దాంతో రాములుకు తీవ్ర గాయాలు కాగా ఆర్‌టిసి డిపో ఎదురుగా ఉన్న హాస్పిటల్‌కు తరలించారు. స్కూటర్‌ను ఢీకొని ఆపకుండా వెళ్ళి పోయిన ఆటోవాలాస్కూటర్‌ను ఢీకొన్న ఆటో ఆపకుండా వెళ్ళిపోయింది. గతంలో ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేసిన రాములు కొద్దిరోజులు ఏఎస్‌పేటలో పనిచేసి ప్రస్తుతం ఆత్మకూరులోని సబ్‌జైల్లో విధులు నిర్వహిస్తున్నారు.

## ఎన్నికల యుద్ధానికి సమర శంఖం పూరించిన 'కావ్య' !



**కావలి, మార్చి 9 ప్రభాతవార్త** సైకో పోవాలి. ..సైకిల్ రావాలి అన్న నినాదాల హోరులో కావలి తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల యుద్ధానికి శనివారం సాయంత్రం భారీ ర్యాలీతో సమర శంఖం పూరించారు. అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారిగా కావ్య ఊహించని రీతిలో భారీ ర్యాలీ నిర్వహించి కావలిని పసుపుమయం చేశారు. కావలి ముసునూరు నుంచి మోటార్‌బైక్‌లు, ప్రచార రథాలతో, తెలుగు జెండాల రెపరెపల మధ్య కావ్య ర్యాలీ సాగింది. కావలి ట్రంకురోడ్డుపై వున్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రంకురోడ్డులోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అయ్యపరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అటు నుంచి విష్ణాలయం వీధిగా పోలేరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. పాతవూరులోని కృష్ణుడు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు రెండు, మూడు కిలోమీటర్లు పూలవర్షం మధ్య కావ్య ప్రచార రథానికి ప్రజలు స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. విచిత్ర వేషదారణలు, భారీ బాణాసంచా శబ్దాల మధ్య డిజె సౌండ్‌లతో టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ర్యాలీ సాగింది. తెలుగుదేశం పాటల హోరులో ఈ ర్యాలీ సాగింది. ప్రతి కూడలిలో భారీగా ఔట్లు పేల్చి సంబరాలు చేశారు. ప్రచార రథంపై కావ్య కృష్ణారెడ్డి ముకుళిత హస్తాలతో నమస్కరిస్తూ విక్టరీ సింబల్ చూపిస్తూ సాగారు. ప్రచార రథంలో కావ్య కృష్ణారెడ్డితో పాటు జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, టిడిపి నేతలు, జనసేన నేతలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో తొలిసారిగా టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పోటీలు పడుతూ ర్యాలీని ఊహించని రీతిలో విజయవంతం చేశారు. ఒక్కసారిగా కావ్య కృష్ణారెడ్డి పేరు మారుమోగింది. ట్రంకురోడ్డుకు ఇరువైపుల ప్రజలు సంఘీభావం తెలుపుతూ నీ గెలుపు మా లక్ష్యమంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల ప్రముఖులు గుత్తికొండ కిషోర్‌బాబు, మలిశెట్టి వెంకటేశ్వర్లు,పోట్లూరు శ్రీనివాసులు, జ్యోతిబాబురావు, పోతుగంటి అలేఖ్య, బొట్లగుంట శ్రీహరినాయుడు, తిరివీధి ప్రసాద్, తటవర్తి రమేష్,పోతుగంటి శ్రీకాంత్, ఏగూరు చంద్రశేఖర్, మన్నవ రవిచంద్ర, పొబ్బాసాయి విఠల్, రుషికేష్, తిరుమలశెట్టి సుధీర్,పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వేలాది మంది తరలివచ్చి పాల్గొనడంతో తీవ్ర చర్చనీయాంశమైంది. భారీ పోలీస్ బలగాల మధ్య కావ్య ర్యాలీ సాగింది.

## జగనన్న సిద్ధం సభను విజయవంతం చేయాలి



**కావలి, మార్చి 9 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాకరంగా ఆదివారం నిర్వహిస్తున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రకాశం జిల్లా మేదరమెట్లలో జరిగే జగనన్న సిద్ధం సభకు కావలి నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి వచ్చి పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిద్ధం సభకు వచ్చే వారికి వారివారి పంచాయతీలలో బస్సు లు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 గంటల నుండి బస్సు లలో ప్రయాణించే వారందరికి అన్ని సౌక ర్యాలు కల్పిస్తామన్నారు. ఎవరు ఎటువంటి ఇబ్బందులు పడాల్సి న అవసరం లేదన్నారు.అయితే సిద్ధం సభకు భారీ స్థాయిలో జనం పాల్గొంటున్నందు వల్ల మహిళలు ఈ కార్యక్రమానికి రాకపోవడం మంచిదని ఆయన భావించారు. మహిళలు అసౌకర్యానికి గురవుతారేమోనన్న భావనను వ్యక్తం చేశారు. నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి నాయకత్వంలో ఈ సిద్ధం సభ జరుగుతుందన్నారు. ఎక్కడా జరగని విధంగా ఈ సిద్ధం సభ జరుగుతుందన్నారు. దాదాపు పదిహేను లక్షల మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొంటారన్నారు.ఈ సిద్ధం మహాసభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారన్నారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా ఈ సభను నిర్వహిస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గం నుంచి ప్రతి గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకల్లా అందరు సిద్ధం సభ వద్దకు చేరుకోవాలన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీలను ఓడించి తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసిపి నేత అన్నపూర్ణ శ్రీను, ద్రోణాదుల వాసంతిలు పాల్గొన్నారు.

## జామియా మసీదులో కాకర్ల ప్రత్యేక ప్రార్థనలు



**వింజమూరు,మార్చి9,ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలోని వైశ్యాబజారులోని జామియా మసీదులో శనివారం ముస్లిం సోదరులతో కలసి ఉదయగిరి తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదులో ఇమాంసాబ్ ప్రార్థనలు జరిపి అల్లా దీవెనలు ఎల్లప్పుడూ సురేష్‌కు ఉంటాయన్నారు. అనంతరం ముస్లిం సోదరులను పరిచయం చేసుకున్నారు. ముస్లిం సోదరులకు అన్ని విధాల అందుబాటులో ఉంటానని , భవిష్యత్తులో కూడా తమ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. శ్రీను అభ్యర్థన మేరకు వారి సామాజిక వర్గంతో చర్చించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాతబస్టాండ్ సెంటర్‌లో పలువురిని కాకర్ల కలిసి వారికి అభివాదం తెలుపుతూ పార్టీకి అండగా నిలవాలని కోరారు.టిడిపి మండల మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, ముస్లింమైనార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాజావలి, వేమూరి హజరత్‌నాయుడు, కాకర్ల వెంకట్ , చైతన్య, ముస్లిం సోదరులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇవే నా చివరి ఎన్నికలు-ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్,మార్చి 9,ప్రభాతవార్త:** 2024 లో జరగబోయే ఎన్నికలే తన చివరి ఎన్నికలని ఆ తర్వాత రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటిస్తానని నెల్లూరు వైఎస్ఆర్సి పి రూరల్ అభ్యర్థి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోడమే నా లక్ష్ యం అని రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల తెలిపారు.రానున్న ఐదేళ్లలో రూరల్ లో అన్ని పెండింగ్ పనులు పూర్తి చేసి చూపిస్తా అన్నారు. ముస్లిం స్మశానవాటిక అభివృద్ధికి 35 లక్షల నిధులతో స్థానిక కార్పొరేటర్ షేక్ ఫామీదా ఆధ్వర్యంలో శనివారం 34వ డివిజన్లో 35 లక్షలతో స్మశాన వాటిక పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇప్పటివరకు తన రాజకీయ జీవితంలో ప్రజలకు ఇచ్చిన మాటను ఏనాడు తప్పిన సందర్భాలు లేవని,ఇవే నాకు చివరి ఎన్నికలు అనంతరం రాజకీయాల నుంచి పూర్తిగా రిటైర్ అవుతున్నాని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సి పి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు నాకున్న మంచి పేరును ఇంకాస్త పెంచుకొని ఫలానా ఎమ్మెల్యే ఈ మంచి పని చేశాడు అనే విధంగా నెల్లూరు రూరల్ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకోవడమే లక్ష్యంగా రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని నెల్లూరు రూరల్ జగన్మోహన్ రెడ్డి ఆశిస్సు లతో మీ అందరి ఆశీర్వాదంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా ఇంతవరకు ఏ శాసనసభ్యుడు చేయని అభివృద్ధి కార్యక్రమాలను రూ.1000 కోట్లతో పూర్తి చేయడం జరుగుతుందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు హామి ఇచ్చారు.పొరపాటున కూడా ప్రజలు చంద్రబాబు నాయుడుకు ఓట్లు వేస్తే ప్రస్తుతం అమలు అవుతున్న అన్ని సంక్షేమ పథకాల్లో సగం మేర ఆగిపోవడం ఖాయమని,ఇళ్ళ వద్దకే అన్ని సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ కార్యక్రమాలను అందిస్తున్న వాలంటీర్ వ్యవస్థ రద్దు చేస్తారన్నారు,ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా,ప్రజా శ్రేయసు,అభివృద్ధే లక్షంగా ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుండి పోటి చేస్తున్న తనను,నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్,34 డివిజన్ అధ్యక్షులు,జిల్లా వైయస్సార్సీపీ కార్యదర్శి షేక్ రియాజ్,కార్పొరేటర్ షేక్ సత్తార్,సయ్యద్ మొబినా,బెజవాడ మేఘనాథ్ సింగ్,వైయస్సార్సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు కంతర్ అలీ,ఉమర్ షేక్ ఇస్మాయిల్ ఖాదరీ,దర్గా కమిటీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ రజాక్,మత పెద్దలు,మహిళలు,ముస్లిం యువకులు పాల్గొన్నారు.